సూర్య
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 27 అక్టోబర్ 2025 10 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి


# పెండింగ్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు




## - దరఖాస్తుదారులకు అందని ప్రొసీడింగ్ కాపీలు




సూర్య, హుజురాబాద్

నాన్ లేఔట్ ప్లాట్లు గాని, రిజిస్ట్రేషన్ చేసుకున్న నిర్మాణం కాకుండా ఉన్న ప్లాట్లను కానీ రెగ్యులేషన్ చేసుకోవడానికి ఉద్దేశించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వివిధ కారణాలతో నేటి వరకు పెండింగ్లోనే ఉన్నాయి. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 2020లో అప్పటి ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ (లేఔట్ రెగ్యులేటింగ్ స్కీం) అనుమతి ఇవ్వగా ఒక వెయ్యి రూపాయల ఫీజుతో 3987 మంది లబ్ధిదారులు హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ రెగ్యులరైజ్ చేసుకోవడానికి గత ఏడాది అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు దరఖాస్తుల పరిశీలనకు గడువు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలతో హుజురాబాద్ లోని మున్సిపల్ పరిధిలో గల 30 వార్డుల్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించడానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. 30 వార్డుల గాను 30 మంది వార్డ్ ఆఫీసర్ల నియమించి పనులు వేగంగా జరిగేందుకు ప్రయత్నించిన వివిధ కారణాలవల్ల పూర్తికాలేదు. కాగా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ మార్చి 31 వరకు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించింది. అధికారులు సైతం ఎల్ఆర్ఎస్ చెల్లించే వారికి ప్రభుత్వం ఇచ్చే రాయితీపై ఫ్లెక్సీలతో ప్రచారం నిర్వహించారు. 2లో

### డంపింగ్ యార్డ్ పై ప్రజల్లో

# పెరుగుతున్న ఆందోళనలు

## - సమిష్టి ఆందోళనలకు సిద్ధమవుతున్న ప్రజా సంఘాలు

సూర్య, హుజురాబాద్:(7)

హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి శివారు ప్రాంతాల్లోని గుట్టల్లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలపై ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ కు కరీంనగర్, వరంగల్ కార్పొరేషన్ల నుండి హుజురాబాద్, పరకాల, సిద్దిపేట, హుస్నాబాద్, జమ్మికుంట తదితర మున్సిపాలిటీల చెత్తను తీసుకొని వచ్చిన తర్వాత రీసైక్లింగ్ చేసి ఇతర ప్రయోజనాలకు వాడుతుంటారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ ప్రాంతంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వాతావరణం కలుషితమవుతుందని, దీని వల్ల పర్యావరణం దెబ్బ తినడంతో పాటు ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై గతంలో హుజురాబాద్ మండల%శీ%లోని పలు గ్రామాల యువకులు, నాయకులు ర్యాలీగా (మిగతా 2లో)



### రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా

# పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## - ఎమ్మెల్యే విజయరమణారావు

2లో



సూర్య - పెద్దపల్లి రూరల్

మండలంలోని రాఘవపూర్ గ్రామంలోని శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్‌లో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 08 శాతం తేమతో 8110/- రూపాయలు పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుందని అన్నారు. పత్తి,వరి, మిర్చి,మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్లు స్వరూప, ప్రకాష్ రావు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, శ్రీరామ జిన్నింగ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం మాజీ సర్పంచ్ వెంకటేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు

**సూర్య, హుజురాబాద్.**

**- 1.10 కోట్ల రూపాయలు ఆదాయం**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ ఆర్ఎస్ రాయితీ ప్రకటించిన మార్చి 31 వరకు లబ్ధిదారులు 1.10 కోట్ల రూపాయలు చెల్లించడంతో ప్రభుత్వ ఖాతాలో జమ కావడంతో ఆదాయం లభించింది. 3987 దరఖాస్తులకు గాను కేవలం 347 మంది దరఖాస్తు దారులు మాత్రమే రాయితీ గడువులోగా డబ్బులు చెల్లించుకున్నారు. రాయితీ గడువు పెరిగిన తర్వాత కూడా మరికొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించారు. మొత్తం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 860 మంది ఎల్.ఆర్.ఎస్. కోసం ప్రభుత్వ ఖాతాలో డబ్బులు జమ చేశారు. దీంతో మరింత ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. దరఖాస్తు చేసుకున్న 3987 మంది లబ్ధిదారుల్లో 860 మంది డబ్బు చెల్లించారు. వీరిలో ఇప్పటికీ 347 మంది లబ్ధిదారుల దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయి. ఎల్.ఆర్.ఎస్. కోసం దరఖాస్తు చేసుకొని దరఖాస్తు పరిశీలన అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం డబ్బు చెల్లించిన వారికి అధికారులు ప్రొసిడింగ్ కాపీ ఇస్తారు. ప్రొసీడింగ్ కాపీ ఉన్నవారికి ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పూర్తయినట్లు, కానీ ఇప్పటికీ 347 మంది ఎల్లారీస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇప్పటికీ తమ వివరాలను అధికారులకు ఇవ్వడం గానీ ఆన్లైన్లో నమోదు చేయించడం గానీ చేయడం లేదు దాంతో వారికి ఇప్పటివరకు ప్రొసీడింగ్ కాపీలు అధికారులు ఇవ్వలేదు.




**- వివరాలు అందిస్తే పెండింగ్ దరఖాస్తులకు మోక్షం**

హుజురాబాద్ మునిసిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న 347 మంది లబ్ధిదారుల కు ప్రొసీడింగ్ కాపీలు అందడంలో ఆలస్యం ఎందుకు అవుతుందని " సూర్య" ప్రతినిధి హుజురాబాద్ మున్సిపల్ టిపిఓ అశ్విని గాంధీని సంప్రదించగా.... ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి లో 347 మంది లబ్ధిదారుల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న మాట వాస్తవమేనని, వారి దరఖాస్తుల పరిష్కారం కావాలంటే వారు వివరాలు సమర్పించాలని, వారి భూమిని ప్రత్యక్షంగా అధికారులు వెళ్లి పరిశీలించి, జియో టాగింగ్ చేసిన తర్వాతనే వారికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరుగుతుందని, కానీ ఇప్పటివరకు కార్యాలయ ఉద్యోగులు వారికి ఫోన్ చేసినప్పటికీ తమ వివరాలు అందించడం లేదని అన్నారు. కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందని, కార్యాలయ వేళల్లో వారు వచ్చి తమ వివరాలు అందిస్తే భూమిని ప్రత్యక్షంగా పరిశీలించి త్వరలోనే వారికి ప్రొసీడింగ్ కాపీలు అందించడం జరుగుతుందని తెలిపారు.



**- మున్సిపల్ టిపిఓ అశ్విని గాంధీ**

# డంపింగ్ యార్డ్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనలు

**సూర్య, హుజురాబాద్**

వచ్చి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు వారికి హామీ ఇచ్చారు. కానీ డంపింగ్ యార్డ్ ఏర్పాటు పై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో చాప కింద నీరులా డంపింగ్ యార్డ్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం మొండిగా వ్యవహరించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును చేస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం పాడవుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల చెందిన ముఖ్య నాయకులు దీనిపై ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు. దీంతో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ముందుకు వచ్చి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి త్వరలోనే ఒక జేఏసిగా ఏర్పడి దీనిపై కార్యాచరణకు ముందుకు వస్తున్నట్లు తెలిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం పదవుల్లో ఉన్న నాయకులు స్పందించక పోయిన తాము మాత్రం ఐక్యంగా డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు అడ్డుకుంటామని పలువురు చెబుతున్నారు.

# జాతీయ పునర్నిర్మాణమే ఎబివిపి లక్ష్యం

**సూర్య కరీంనగర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ రేకుర్తి కిమ్స్ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లో ఈనెల 25 26 తేదీలలో సాయిద్ధాంతిగా శిక్షణ తరగతులు నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కిమ్స్ విద్యాసంస్థల అధినేత పేరియాల రవీందర్రావు, వైస్ చైర్మన్ సాకేత్ రావు, ప్రధాన వక్త గా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సంఘటన కార్యదర్శి తోట లవణ్ కుమార్, కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ పాల్గొని జ్యోతి ప్రజ్జల చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల క్యాంపస్లలో విద్యార్థులలో జాతీయ భావాల వైపు నడిపించే దిశగా ఈ దేశాన్ని విశ్వ గురువు స్థాయిలో నిలిపేందుకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పనిచేస్తుంది. ఏబీవీపీ 1949 జూలై 9న కొంతమంది విద్యార్థులతో ప్రారంభమై నేడు ప్రపంచవ్యాప్తంగా 49 దేశాలలో దేశ అభివృద్ధికి



తోడ్పడుతూ విభిన్న వర్గాల విద్యార్థులను జాతీయ గుణ నిర్మాణంలో భాగం చేస్తూ సమాజంలో నెలకొన్న అనేక రకాల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ పరిష్కారాల సాధనకై దేశమే ప్రధానం అనే నినాదంతో నిరంతరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ దేశం కోసం స్వాతంత్రం తీసుకు వచ్చిన ఎంతోమంది అమరవీరుల స్ఫూర్తిని ఉనికిపుచ్చుకొని మరింత ముందుకు వెళుతూ దాదాపు ఇప్పటివరకు 55 లక్షల మంది విద్యార్థులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎదిగిందని కొనియాడారు. విద్యార్థులు విద్యార్థి పరిషత్ లో చేరడం కోసం ఎంతో ఆసక్తి చూపిస్తూ జాతీయ భావాలను నింపుకుంటూ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సైదాంతిక శిక్షణ తరగతులలో విద్యార్థులకు దేశం పట్ల మనకున్న బాధ్యత గుర్తు చేస్తూ మన యొక్క లక్ష్యాలను అధిరోహించి దేశాభివృద్ధికి మరింత తోడ్పాటు అవ్వాలని శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అలాగే కళాశాల క్యాంపస్లలో దేశ వ్యతిరేక విద్యార్థి సంఘాల ఆగడాలను అణిచివేసే దిశగా రాజ్యాంగ పరిరక్షణ కోసమే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు గంట కిరణ్మయి, జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యదర్శి యోగేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాలపట్ల మల్లవ్వ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు

**సూర్య గన్నేరువరం**

కరీంనగర్ జిల్లా గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన న్యాలపట్ల మల్లవ్వ ఇటీవల మృతిచెందిన సందర్భంగా, వారి కుమారులు న్యాలపట్ల రాజు గౌడ్, న్యాలపట్ల బాలయ్య మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుండ పరుశురాం గౌడ్, కొంకటి అనిల్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు కష్టాల్లో ఉంటే... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎక్కడ...?

**- కాంగ్రెస్ నాయకులు**

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని, ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఆయన మాత్రం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తూ, కేసీఆర్, కేటీఆర్‌ల భజన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు మీద మాట్లాడే స్థాయి మీది కాదని హెచ్చరించారు. వర్షాలు, పంట నష్టం కారణంగా పెట్టుబడి కూడా తిరిగి రాక నానా తిప్పలు పడుతున్న రైతులను ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ?ప్రజలు కష్టంలో ఉండి, సహాయం కోసం ఎదురు చూస్తుంటే, ఎమ్మెల్యే మాత్రం "శవ రాజకీయాలు" చేస్తూ తన కాలం వెళ్లబుచ్చుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నో అనేక కార్యక్రమాలను పెండింగ్‌లో పెట్టి, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలపై భారం మోపింది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో అతిథి అధ్యాపక భర్తీకి దరఖాస్తు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్‌లో అతిథి అధ్యాపక ఉద్యోగానికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పిజిటి ఎకానమిక్స్ సబ్జెక్టులో దరఖాస్తులు ఈనెల అక్టోబర్ 29 లోగా మోడల్ స్కూల్ నందు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రిన్సిపల్ తెలియజేశారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్ మోడల్ స్కూల్‌లో సంప్రదించవలసిందిగా కోరారు.

## మామిడాలపల్లి వెంకటేశ్వర ఆలయంలో కార్తీక శోభ

**- ఉసిరిక వన భోజనాలకు భక్తుల సందడి**

**సూర్య, వీణవంక**



కార్తీక మాసంను పురస్కరించుకుని వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉసిరిక వనభోజనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముందుగా ఆలయంలో ఉసిరిక చెట్టు వద్ద శ్రీ విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా ఉసిరిక వనభోజనాలలో పాల్గొన్నారు. ఈ వేడుకలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. ఆలయ చైర్మన్, కమిటి సభ్యులు దాచేపల్లి సత్య నారాయణ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. ఆలయ అర్చక స్వామి ఘన్ముకుల సంతోషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామాల మధ్య గల లౌడ్ చెరువు కట్టపై బట్టు అఖిల్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో గాయాలు కాగా వెంటనే 108 ఆంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో ఇఎంటి వెంకటరమణారెడ్డి పైలెట్ దినేష్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది సకాలంలో స్పందించడం మెరుగైన వైద్యం అందుతుందని వారి సేవలు మరువలేనివి అని ప్రజలు అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 27 అక్టోబర్ 2025



# ముగ్గురు పిల్లలున్నా ఎన్నికల్లో పోటీ చేయొచ్చు

**- 30 ఏండ్ల కిందటి నిబంధనకు తెరదించిన ప్రభుత్వం**

**సూర్య కోనరావుపేట**

స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనల్లో ప్రభుత్వం చేసిన తాజా మార్పు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. 30 ఏండ్లకింద వచ్చిన ఈ నిబంధన వల్ల వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది రాజకీయాల్లో నేరుగా పాల్గొన్నలేకపోయారు. ప్రభుత్వం ఇద్దరు పిల్లల పరిమితి నిబంధనను రద్దు చేయడం ద్వారా ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించింది. దీంతో గత మూడు దశాబ్దాలుగా అమలులో ఉన్న పాతనియమానికి తెరపడింది. ఈ నిర్ణయం గ్రామీణ రాజకీయాల్లో కొత్త జోష్ నింపింది. ఒకప్పుడు ఈ నిబంధన కారణంగా పోటీకి వెనుకడుగు వేసిన అనేక మంది నేతలు, కార్యకర్తలు ఇప్పుడు మళ్లీ రంగంలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే కోనరావుపేట మండలంలో రాజకీయ కసరత్తులు మొదల య్యాయి. గ్రామస్థాయిలో ఆశావహుల మధ్య చర్చలు, సన్నాహాలు వేగం పుంజుకుంటున్నాయి. ఇద్దరు పిల్లల నిబంధన కారణంగా ఇప్పటివరకు




వేలాది మంది గ్రామ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీలు పోటీకి అర్హత కోల్పోయా రు. వారిలో చాలామంది తమ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్న తపనతో ఉన్నప్పటికీ నిబంధ నల బందీలో చిక్కుకుపోయారు. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోవడంతో కొత్త ఉత్సాహం నెలకొ ంది. స్థానిక స్థాయిలో ప్రజా ప్రతినిధులు ఎంపిక కావడంలో విస్తృత భాగస్వామ్యం ఉండ డం ప్రజాస్వామ్యానికి శక్తినిస్తుంది. సమాజానికి సేవ చేయాలనుకునే వారు, సామాజిక న్యాయం కోరుకునే చురుకైన వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ప్రజా సమస్యలు మరింత సమర్థంగా పరిష్కారం కాను న్నాయన్న నమ్మకం వ్యక్తమవుతోంది. అయితే మరోవైపు ఈ నిర్ణయంపై కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పరిమితి నిబంధన రద్దుతో జనాభా పెరుగుదలపై ప్రభావం పడే అవకాశం వారి వాదన. కుటుంబ నియంత్రణ సూత్రాలకు విరుద్ధమని కొందరు నిపుణులు అభిప్రాయప డుతున్నారు. అయినప్పటికీ ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండాలన్న ఆలోచనతో తీసుకున్న నిర్ణయమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆశావహులలో పండుగ వాతావరణం నెలకొంది.సమాజంలోని ప్రతి వర్గానికి రాజకీ యంగా అవకాశం కల్పించడం ప్రజాస్వామ్య బలం. ఈ నిబంధన మార్పు గ్రామీణ రాజకీ యాల్లో కొత్త వాతావరణంతో మరింత పోటీ తత్వం నెలకొంది. కానీ అదే సమయంలో ప్రజాసేవే ధ్యేయంగా ఉంటేనే ఈ మార్పు సార్థకం అవుతుంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**- బీజేపీ నాయకులు ఐతం వంశీ**



**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు బిటీ ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు అయితం వంశీ ప్రభుత్వం ను పత్రిక ముఖంగా డిమాండ్ చేసారు. అనంతపల్లి గ్రామం లో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా అయితం వంశీ మాట్లాడుతూ, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తో ఆనంతపల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపి సెంటర్) బిటీ ఏర్పాటు కు కృషి చేయాలనీ కోరాడు. వీలైనంత త్వరగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, రైతులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.

## మార్కెటింగ్ మినీ స్టార్ట్ హబ్ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణలోని మొట్టమొదటి సారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్.ఫైవ్.టి. జిబిటెక్నాలజీ డిజిటల్ మార్కెటింగ్ మినీ స్టార్ట్ హబ్ కరపత్రం ఆవిష్కరణ ను సిరిసిల్ల జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు జగ్గాని మల్లేశం చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జగ్గాని మల్లే శం మాట్లాడుతూ ప్రపంచం టెక్నాలజీ పరంగా ఎన్నో రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందని అలాంటిది మన సిరిసిల్లలో మొట్టమొదటి సారిగా ఎన్. ఫైవ్.టి.జిబిటెక్నాలజీ సంస్థ డిజిటల్ మార్కెటింగ్ ప్రారంభి ంచడం చాలా సంతోషకరమై న విషయమని అన్నారు.సిరిసిల్ల ప్రాంత యువకులు తమ ఆలోచనలకు అనుగుణంగా టెక్నాలజీ పరంగా కొత్త తరాన్ని పరిచయం చేస్తూ ముందుకు సాగాలని,భవిష్యత్తులో ఎన్నో విజయాలు తమ సొంతం చేసుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఫైవ్.టి.జి, టెక్నాలజీ సంస్థ వ్యవస్థ స్థాపకులు,సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సీఐటీయూ 4 వ మహాసభలు ఈనెల 29 30 తేదీల్లో నిర్వహిస్తున్న మహాసభలకు పెద్ద ఎత్తున కార్మికులు తరలి వచ్చి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సిఐటియు మహాసభల కరపత్రమును సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, ప్రజా సం ఘాల నాయకులు అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..జిల్లా మహాసభల్లో కార్మికులు సమస్యలపై చర్చ, కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం పలు కర్తవ్యలు,తీర్మాణాలు రూపొం దిస్తామని అన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్య క్షులు పొత్తూ రి చిన్న రాజం,రాజేశం,చిన్న రాజాం,లింబయ్య, శంకర్, చంద్రయ్య,రమేష్ , తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుతో చిన్నారి మృతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేకుట రమేష్ సుమలత ల కూతురు వేదాన్ని ,18నెలల చిన్నారి పాముకాటుకు గురై మృతి చెందిం ది, స్థానికుల కథనం ప్రకారం చిన్నారి శనివారం రాత్రి సమయంలో ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా చిన్నారి గట్టిగా ఏడవడంతో పాప వద్దకు తల్లి వెళ్లి చూడగా ఏదో చీమలు కుట్టాయని అనుకుంది, కొంత సమయం తరువాత ఏదో విషపురుగు కుట్టిందని నిర్ధారణ చేసుకొని వేములవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, పాప కి పాము కాటు వేసిందని, పాప పరిస్థితి విషమంగా ఉన్నదని తెలుపడం తో మెరుగైన చికిత్స కొరకు ఎల్లారెడ్డిపేట ప్రయివేట్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్యలోమృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-కోనరావుపేట మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చిన మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**

**సూర్య కోనరావుపేట**



అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభు త్వం నిలుస్తూ, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ గ్రామాలైన మండల కేంద్రంతో పాటు వెంకట్రావు పేట,కొండాపూర్, నిమ్మపల్లి,జై సేవా లాల్ తండా,అజ్మీరాతండా,భూక్య రెడ్డి తండా,గొల్లపల్లి, మల్రిమడ్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధా న్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్ద తు ధర పొందాలన్నారు. కోనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాల న్నారు. 17శాతం తేమ వచ్చిన ధాన్యాన్ని ఆపకు ండా వెంటనే కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ళపెల్లి ప్రభాకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, మందాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్ రెడ్డి,సాసాల మల్లారెడ్డి, వాల్య నాయక్,బాశెట్టి నాగ రాజు,అజీమ్ పాషా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా,జిల్లా నాయకులు కర్రోళ్ల భాస్కర్,నాలుక సత్యం,గొట్టే రుక్మిణి,మంతెన మల్లేశం, బొర్ర రవి,మూదం సత్యం, ప్రదీప్. లింబయ్య తోట మల్లేశం,శంకర్, పాల్గొన్నారు.

## బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షులుగా ఎర్రోజు కిషన్

**సూర్య. ఇల్లంతకుంట.**



రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ ఫెడరేషన్ కులాల అధ్యక్షులుగా మండల కేంద్రమైన ఇల్లంతకుంట కు చెందిన ఎర్రోజు కిషన్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గరావు నియమాకపు పత్రాన్ని శనివారం అందజేశారు.తనను జిల్లా అధ్యక్షులు గా నియమాకం చేయడం పట్ల రాష్ట్ర అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతోపాటు క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది!

**- వాలీబాల్ కిట్‌ను విద్యార్థులకు అందజేసిన వీరవేణి తిరుపతి యాదవ్**

**సూర్య కోనరావుపేట**



విద్య అంటే కేవలం పుస్తకాల చదువే కాదు,శారీరక దృఢత్వం, మానసిక శాంతి ఇచ్చేది క్రీడలే అని ఎస్ఎంసి మాజీ చైర్మన్ వీరవేణి తిరుపతి యాద వ్ అన్నారు. కోనరావుపేట మండలంలోని కొలనూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.2,500 విలువైన వాలీబాల్, నెట్ కిట్‌ను ఆదివారం ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. .విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు కూడ ప్రాధాన్యమని అన్నారు.విద్యతో పాటు ఆటల లో పాల్గొనడం ద్వారా పిల్లలు క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందిం చుకుంటారని పేర్కొన్నారు. క్రీడలతో శరీరం ఆరోగ్యంగా, మనసు ప్రశాం తంగా ఉంటుందని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, క్రీడల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు.వ్యాయామ ఉపాధ్యాయుల కృషి వల్ల గ్రామీణ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చూపుతున్నారని ఆయన అభినందించారు.

# ఇతర బ్యాంకులకు దీటుగా కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ను తీర్చిదిద్దుతాం

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపిస్తే ఇతర బ్యాంకుల కంటే మరింత మెరుగ్గా అత్యుత్తమ బ్యాంకుగా కరీంనగర్ అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. తమ ప్యానెల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని ఏలాంటి మచ్చలేని వారు తమ ప్యానల్ లో ఉన్నారని తెలిపారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల ఓటర్ల అదనపు బలంతో తమ ప్యానెల్ కచ్చితంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మోతె రోడ్ కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి పాత్రికేయుల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానల్ అభ్యర్థులను పరిచయం చేశారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మెరికల లాంటి ఇద్దరు యువకులు గాదె కార్తీక్, అనిల్ కుమార్ ను ప్రతిపాదించారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడంతో పాటు మంచి వ్యక్తులను ప్రతిపాదించడం 1000 ఏనుగుల బలాన్ని ఇచ్చిందని రాజేందర్రావు సంతోషం వ్యక్తం చేశారు. గాదే కార్తీక్ తండ్రి గాలి వేణుగోపాల్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా పని చేశారని తెలిపారు. అనిల్ కుమార్ కౌన్సిలర్ గా పని చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతోపాటు వీరిద్దరి కృషి వల్ల



జగిత్యాల నియోజకవర్గం నుంచి 80% ఓట్లు తమ ప్యానెల్ సాధించడం ఖాయమన్నారు. అదేవిధంగా ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ప్యానల్ అభ్యర్థులకు ఆశీస్సులు అందజేశారని తెలిపారు. మంత్రులు విప్ ప్యానల్ గెలిచి రావాలని ఆశీర్వాదం అందించడం తమకు ఎంతో రెట్టింపు ఉత్సాహాన్ని బలాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు చెప్పారు. తమ ప్యానెల్ లో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న వారు ఉన్నారని అదేవిధంగా గతంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉన్నవారు ఉన్నారని దీనికి తోడు కాంగ్రెస్ బావాజాలం కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్నవారు ఉండడం తమకు ఎంతో కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు. గతంలో పనిచేసిన వారి పనితీరు తమ ప్యానెల్ అభ్యర్థుల వ్యక్తిత్వము ఆలోచన తీరు పనిచేసే విధానము నిజాయితీ ని చూసి అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆశీర్వదించి పట్టంకట్టాలని వెలిచాల రాజేందర్రావు విజ్ఞప్తి చేశారు. తమ ప్యానల్ అభ్యర్థులతో అర్బన్ బ్యాంకు దశ దిశను మార్చి వేస్తామని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు డిజిటలైజేషన్ సిస్టం ప్రవేశపెడ తామని రాజేందర్రావు ప్రకటించారు. ఒకటి రెండు రోజుల్లో తమ మేనిఫెస్టోను విడుదల చేస్తామని తెలిపారు. గతంలో కొందరి ప్రమేయం వల్ల అవినీతి ఆరోపణలు అనేకం వచ్చాయన్నా రు. అర్బన్ బ్యాంకు డిపాజిటర్ల లో అభద్రత భావాన్ని పెంచేలా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. డిపాజిటర్లు ఇన్వెస్టర్లు భయాం దోళనలు చెందేలా కొంతమంది వ్యవహరిం చారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన నిజాయితీవం తమైన పట్టుదలతో వచ్చిన తమ ప్యానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంకు ఓటర్లు ఆదరిం చాలని కోరారు. అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఒక్క ఛాన్స్ ఇస్తే అర్బన్ బ్యాంకు రూపురేఖలే మారుస్తామని అనేక సంస్కరణలు తీసుకొస్తామని రాజేందర్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ ంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, గాదె కార్తీక్, కూసరి అనిల్ కుమార్, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బట్టు వరప్రసాద్, అనంతుల రమేష్, కనకరాజు, పొన్నం మధు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల బలం అంబేద్కర్

**- జగిత్యాల లో అంబేద్కర్ స్మరణం**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆఫీస్ కార్యదర్శి గొడిసెల్ అశోక్ రాజ్ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అశోక్ రాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యానే గొప్ప ఆస్తి అని అన్నారు. అంబేద్కర్ మనకు ఇచ్చిన పెద్ద ఆయుధం సక్రమంగా వినియోగించుకోవాలి. చదువుకోక పోవడం మూలనే అంబేద్కరిజం తెలియట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు ద్వారా అంబేద్కర్ వాదం తెలుసుకుంటే చరిత్రలో మనల్ని అణచివేసిన విధానం, అవమానాలు తెలుస్తాయి. చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తకం లో తల వంచితే అది మన తల వంచనివ్వదని అన్నారు. విజ్ఞానవంతుడు ఎవరి దగ్గర మొఖరిల్లడని నొక్కి చెప్పారు. అంబేద్కర్ మంచి నీళ్లు తాగడానికి వెళ్తే అంట రానితనం అవుద్దని తాగనివ్వని స్థితి నుంచి మినరల్ వాటర్ బాటిల్ కొనే స్థాయి రావడం అంబేద్కర్ పెట్టిన విద్య బిక్షే అన్నారు. గొప్పగా రాసిన రాజ్యాంగం అమలు సక్రమంగా లేదు. చదువు ద్వారా అమలు చేయవచ్చు అన్నారు. కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమ న్నారు. నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. కార్యక్రమ ంలో తక్కళ్ళ దేవయ్య,ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి,కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,నకుమల్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,



మద్దెల నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,కారంగుల వసంతరావు జిల్లా అధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,కంటె అంజయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,బొంకంటి రవి ,బొల్లం ప్రభాకర్, సంకె మహేష్, కంచి సురేష్, చెట్పల్లి రాజనర్సయ్య, దాసండ్ల కమలాకర్, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడల్లో రాణించిన తాటి పెల్లి గురుకుల విద్యార్థినిలు

**సూర్య మల్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలోమేరా భారత్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఆధ్వర్యం లో ఈనెల 22 23 తేదీల్లో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్,నందు బాలికల విభాగంలో కబడ్డీ,ప్రథమ, వాలీ బాల్ లో,ప్రథమ, స్థానం, అథ్లెటిక్స్ నందు 100మీటరులు, 200మీటర్లు, shotputనందు ప్రథమ, ద్వితీయ స్థానం లు సాధించి జిల్లా క్రీడల్లో అత్యధిక బహుమతులతో తాటిపల్లి విద్యార్థిని లు రాణించారుఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ మా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు మధు లిక కృషి ద్వారా పిల్లలను ఉదయం ,సాయంత్రం,వేళల్లో ప్రతి రోజు శిక్షణ ఫలితంగా క్రీడల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పిటి మధు లిక ను, విద్యార్థిని లను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షునిగా అక్బర్ హుస్సేన్ ఎన్నిక

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా ఆటో మొబైల్ మెకానిక్ వర్క్ షాప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షునిగా అక్బర్ హుస్సేన్ తన సమీప ప్రత్యర్థి సంపత్ రెడ్డిపై 11 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆటోనగర్ సాధనకు సభ్యులందరికీ సహకారంతో ముందుకెళ్తానని, ప్రతి యూనియన్ సభ్యునికి రూ.1లక్ష ప్రమాదభీమా కల్పిస్తానని, యూనియన్ సభ్యులకు రుణాలు వచ్చేలా చూస్తానని, ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని, యూనియన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం యూనియన్ సభ్యులు అక్బర్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్టియు జిల్లా అధ్యక్షులుగా బైరం హరికిరణ్

**- ఎస్టియు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టీయూ) జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి గా పాలెపు శివరామకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా మేకల ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిలర్లుగా మచ్చ శంకర్, సీర్ణంచ రవీందర్, శనిగరపు రవి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి సయ్యద్ సాబీర్ అలీ తెలిపారు.

ఆదివారం జిల్లా కేంద్రం లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా బండి శ్రీనివాస్, కచ్చు రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులుగా బోడ నంద్యా నాయక్, సుద్దాల శ్రీధర్, అఖిల్ అహ్మద్, సిరుప పూర్ణచందర్, పుప్పాల ఆత్మరామ్, పంతంగి మహేశ్,అడ్డగట్ట గంగాధర్, తాటికొండ తిరుపతి చారి,జోగ రవి,శీలం నర్సయ్య, మహిళా ఉపాధ్యక్షులు ముక్క కవిత, కొత్తగట్టు శ్రీలత, నల్ల శ్వేత, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులుగా గుండెల నరేశ్, ఆడెపు రాజశేఖర్, జిల్లా కార్యదర్శులుగా తాటిపర్తి దశరథ్ రెడ్డి, ఎండి నజ్ముద్దీన్,రాంపల్లి రాజేంద్రప్రసాద్, ఊరడి ప్రభాకర్, సంకె మహేశ్, సంగీ శంకర్,కటకం రమేశ్, మహిళా కార్యదర్శిలు కటకం కవిత,జి.ప్రేమలత, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులుగా కటకం పరంధాం, అంతడుపుల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్,పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సంక్షేమానికి అలాగే ఎస్టియు సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## పుట్ట మధు.. నోరు అదుపులో పెట్టుకో...

**-నువ్వు ఎన్ని అబద్ధాలు ఆడినా, నీ మాటలు నమ్మే రోజులు పోయాయి -మంత్రి శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు**

**-నేనొక్కడినే వస్తా.. ఆరోపణలు రుజువు చేస్తావా..?**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు బహిరంగ సవాలు విసిరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**సూర్య-గోదావరిఖని:** పుట్ట మధు... నీ చరిత్ర తెలియనిది ఎవరికి. నీవే నిజాయితీగా ఉంటే, మంథని నియోజకవర్గ ప్రజలు నిన్ను ఎందుకు ఓడిస్తున్నారు. బీసీ బహుజనలు అనే సెంటిమెంటుతో నీవు ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా ప్రజలు నీ మాటలు నమ్మేస్థితిలో లేరు. మంథని నియోజక వర్గ ప్రజలు, మీడియా నీ మాటలు నమ్మడం లేదని హైదరాబాద్ కు వెళ్లి ప్రెస్ మీట్ లు పెట్టడం కాదు, నేనొక్కడినే ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా... నీవు చేసిన ఆరోపణలు రుజువు చేస్తావా...? అంటూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బహిరంగ సవాలు విసిరారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబు క్యాంపు ఆఫీసులో కోటి 17 లక్షల రూపాయల స్కామ్ జరిగిందని ఆరోపణలు చేసిన నీకు అదే మంత్రి శ్రీధర్ బాబు ఓ.ఎస్.డి తమ సంతకం ఫోర్జరీ చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. మీ



నాయకుడు కేసీఆర్ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల మీద వ్యక్తిగత ఆరోపణలు చేయమని మీకేమైనా శిక్షణ ఇచ్చిండా, ఒకరి తర్వాత ఒకరిని టార్గెట్ చేస్తూ వస్తున్నారు ఇదేనా మీ రాజకీయ పరిణతి అని ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయం రాత్రి సమయాల్లో కూడా తెరిచే ఉంటుందని అనడం పాస్యాస్పదమని, తనను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ఆయన కలిసేందుకు వస్తుంటే తెల్లారేసరికి కూడా అందరి సాధక బాధలు విని పరిష్కరిస్తున్నారని, దీనిని కూడా తప్పు పడితే ప్రజలు క్షమించరని అన్నారు. మీ నాయకుడు కేసీఆర్10 ఏళ్లలో కనీసం మంత్రులను, ఎమ్మెల్యేలను కూడా గేటు లోపలికి రానీయ లేదు కదా, మరి మా మంత్రి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపిస్తే ఎందుకు మీకు కళ్ల మంట అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు పై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలని రాజ్ ఠాకూర్ హితవు పలికారు. నేనొక్కడినే వస్తాను... ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను... నీకు వచ్చే దమ్ము ఉందా... నీవు చేసిన ఆరోపణలు రుజువు చేస్తావా? ఇదే నా సవాల్ అని కాస్త గట్టిగా చెప్పారు. రామగుండం మెడికల్ కళాశాలకు సంబంధించిన ఆరోపణల్లో ఏమైనా నిజం ఉందా, నోటికి ఏది వస్తే అది మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది అని హెచ్చరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి** జిల్లా సబ్ రిజిస్ట్రారును మోసం చేసి పిఆర్టియు టీఎస్ హౌసింగ్ బోర్డ్ సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని పిఆర్టియు తెలంగాణ ప్రెసిడెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2021లో ఉపాధ్యాయసంఘ సొసైటీ యొక్క ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్రెడ్డి, మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమ న్నారు.




ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో విచ్చలవిడిగా తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019నుండి సంఘ బైలా, నూతన మేనేజిమెం టు కమిటీ అప్రూవల్ కాలేదని కాబట్టి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత, అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వము రద్దయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జిఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పిఆర్టియు టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగు రం సుధాకర్, శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేష్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డికి పరామర్శల వెల్లువ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.** కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన రామిడి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత రామిడి కుటుంబ సభ్యులకు పరామర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు అధికారులు, నాయకులు, పాత్రికేయులు ఆదివారం పరామర్శించారు. రాధమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ



సానుభూతి తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తోపాటు ఆయన సోదరులు రామిడి సమ్మిరెడ్డి, రామిడి రవీందర్ రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డి లను పరామర్శించిన వారిలో గంగారం మాజీ ఉపసర్పంచ్ గుడ్ల సంపత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడి అశోక్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు, కాంగ్రెస్ నాయకులు బాలే శివప్రసాద్, నాయకులు ఆవులరాములు,(బక్కల) భీమని వెంకటేశ్వర్లు, బండారి సంపత్,(ఫ్యాషన్) లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## రీ క్రియేషన్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి** ఇటీవల జరిగిన రీ క్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్టు కొట్టె సదానందమును తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో జరిగిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, భవిశ్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సదానందం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో భారీ విజయాన్ని అందించిన రీ క్రియేషన్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞత లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లికి మంచిపేరును తీసుకువచ్చేలా రీ క్రియేషన్ క్లబ్బును తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, కీర్తి రమేష్, లైశెట్టి రాజు, కత్తెర్ల తిరుపతి యాదవ్, శిలారపు కిషన్, ఇజ్జగిరి వెంకటేష్, మారు పాకల అంజన్న,నల్లారపు తిరుపతి, నాగపూరి తిరుపతి గౌడ్, సంతోష్, లచ్చన్న, తిర్రి సుధాకర్ గౌడ్, కళ్యాన్, నగునూరి శ్రీనివాస్, తోట సతీష్, కత్తెరల చందర్, మచ్చార్ల వంశీ,కొయ్యాడ తిరుపతి, పాల్గొన్నారు.



## దాసరి ఉషను పదవి నుండి తొలగించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి** బిసిల ఆత్మగౌరవాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని పేర్కొంటూ జాతీయ బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శీ తాడూరి శ్రీమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాసరి ఉషను పెద్దపల్లి జిల్లా బిసి జేఏసి చైర్మన్ పదవిలో నియమించడం దారుణమ న్నారు. డబ్బులతోనే బహుజన ఉద్యమాలు నడుస్తాయనే అభిప్రాయాన్ని శ్రీమాన్ ఖండించారు. 20యేళ్ళుగా బిసి ఉద్యమాల్లో పాల్గొని, బహుజను లను ఐఖ్యం చేసే పనిలో కార్యోన్ముఖుడినై ఉన్న తనను సంప్రదించకుండా చైర్మన్ పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు. దాసరి ఉషను వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ క్రిష్ణయ్య తీరుకు నిరసనగా అన్ని బిసి పదవుల నుండి తప్పుకుంటున్నట్లు శ్రీమాన్ ప్రకటించారు. త్వరలో భవిశ్యత్ కార్యాచరణ ప్రకటించి, బిసి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మిస్తానని ఆయన తెలిపారు. ఈ సమా వేశంలో నాయకులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ అజయ్, ముక్కెర్ల రాజేషం, రాజు తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్ 2 నుండి దేవుపల్లి లో బ్రహ్మోత్సవాలు

**- వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్య - పెద్దపల్లి రూరల్** మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయం లో బ్ర హ్మోత్సవాలు నవంబర్ 2 నుం డి 11 వరకు నిర్వహిస్తున్నట్లు ఈఓ శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య లు తెలిపారు . ఆదివారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను అర్చకులు శ్రీకాంతాచార్యుల తో కలిసి వారు ఆవిష్కరించారు. 5న స్వామి వారి కళ్యాణం, 10 న రథోత్సవం( జాతర) జరగనున్నట్లు ఈవో తెలిపారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీపతి సుమన్, సతీష్, సురేష్, శ్రీనివాస్ , రాజమౌళి పాల్గొన్నారు.



# తెలుగు యువ ఇంజినీర్ హనుష దురిశెట్టికి అంతర్జాతీయ గౌరవం

## - తండ్రికి తగ్గ తనయ... - తండ్రి జగిత్యాల డిఎస్పి దురిశెటి రఘు చందర్...

సూర్య కరీంనగర్

కరీంనగర్ కు చెందిన తెలుగు యువ ఇంజినీర్ హనుష దురిసేటి మరో అంతర్జాతీయ గుర్తింపు సాధించారు. సొసైటీ ఆఫ్ ఉమెన్ ఇంజినీర్స్ (SWE) సంస్థ నుంచి ఆమెకు "రైజింగ్ టెక్నికల్ కాంట్రిబ్యూటర్ అవార్డు" లభించింది. ఈ అవార్డు ప్రపంచవ్యాప్తంగా 85 దేశాల్లో ఉన్న మహిళా ఇంజినీర్లలో ప్రారంభ దశలోనే విశేష సాంకేతిక కృషి చేసిన వారికి ఇస్తారు.ప్రస్తుతం హనుష Iron Mountain సంస్థలో ప్రొడక్ట్ మేనేజర్గా పనిచేస్తున్నారు. ఆమె రూపొందిస్తున్న AI ఆధారిత సాంకేతిక పరిష్కారాలు ఎనర్జీ రంగంలో డేటా మేనేజ్‌మెంట్‌ను మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. భూసంపద, కాంట్రాక్ట్‌లు, సబ్‌సర్ఫేస్ డేటా వంటి క్లిష్టమైన సమాచారం నుంచి విలువైన విశ్లేషణలు తీసుకురావడమే ఆమె ప్రధాన లక్ష్యం.

**- విద్యలో ప్రతిభ:**

హనుష CBITలో కెమికల్ ఇంజినీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్ (IIChE) నుండి పద్మశ్రీ బి.వి. రాజు బెస్ట్ స్టూడెంట్ అవార్డు అందుకున్నారు.తరువాత జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ చేశారు. అక్కడ HopStart Entrepreneurship Competitionలో 50 బృందాల్లో మొదటి స్థానంలో నిలిచి, సాంకేతికతతో హౌసింగ్ సమస్యలకు పరిష్కారం చూపే ప్రాజెక్ట్ రూపొందించారు. ఆపై ఇజ్రాయెల్‌లో జరిగిన Technion Medical Hackathonలో రెండో స్థానం సాధించారు.హాకథాన్ జడ్జ్‌గా సేవలు: హనుష అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల హాకథాన్‌లలో జడ్జ్‌గా కూడా సేవలందిస్తున్నారు. వీటిలో హార్వర్డ్ (HackHarvard), యేల్ (YHacks), యూ.సీ. బర్క్లీ (Cal Hacks), జార్జియా టెక్ (AI-ATL), యూనివర్సిటీ ఆఫ్ ఆస్టిన్ వంటి సంస్థలు ఉన్నాయి. యువ ఆవిష్కర్తలకు మార్గదర్శకత్వం అందిస్తూ, కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తున్నారు. AI ఆధారిత సాంకేతిక పరిష్కారాలు:హనుష రూపొందించిన AI ఏజెంట్లు కంపెనీలకు వేలాది లీజు ఒప్పందాలు, భూమి పత్రాలు, చట్టపరమైన డాక్యుమెంట్లను సులభంగా చదివి విశ్లేషించే సామర్థ్యాన్ని ఇస్తాయి. ఈ ఏజెంట్లు చెల్లింపులు, రిన్యూవల్ తేదీలు, రిస్క్ ఫ్యాక్టర్లు వంటి అంశాలను గుర్తించి సమయానికి సూచిస్తాయి. దీంతో సమయం, వ్యయం రెండూ తగ్గుతాయి. సాంకేతికతతో సమాజ సేవ లక్ష్యం:"ఈ అవార్డు నాకు కొత్త ఉత్సాహం ఇచ్చింది. AI ఆధారిత ఇన్నోవేషన్ ద్వారా పరిశ్రమలతో పాటు సమాజానికి కూడా ఉపయోగపడే పరిష్కారాలను అందించాలనేది నా లక్ష్యం," అని హనుష దురిసేటి తెలిపారు. హనూష తండ్రి దురిసేటి రఘు చందర్ జగిత్యాల డిఎస్పీ.







## కరీంనగర్ డైరీ 'పాడి రైతు కూతురి' వివాహంలో పుస్తెమట్టేల అందజేత

సూర్య.ఇల్లంతకుంట

మండలంలోని సిరికొండ గ్రామంలో పాడిరైతు తడిచిన చంద్రయ్య లత కూతురు అర్చిత వివాహనికి కరీంనగర్ డెయిరీ పుస్తేమట్టెలను ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ పాడి రైతుల సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని, అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట్ రాంరెడ్డి,బాలయ్య, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం,సెక్రటరీ మహేందర్, పాడి రైతులు పాల్గొన్నారు.

## నూతన వధు వరులకు "మాజీ ఎమ్మెల్యే రసమయి" ఆశీర్వాదం

సూర్య. ఇల్లంతకుంట



ఇల్లంతకుంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కూనబోయిన రఘు-అర్చిత వివాహ వేడుకకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై నూతన వధువరులను ఆశీర్వధించారు. జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ వేణు రావు, బిఆర్ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, నాయకులు కేవిఎన్ రెడ్డి, రాగటి రమేష్, ఎండి సాదుల్, పట్నం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్,గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, వున్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**- కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్



జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరి యంలో నిర్వహించే సోమవారం ఈ నెల 27 వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రక టనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే ఆడిటోరియంలో మద్యం దుకాణాల టెండర్ కు సంబంధించిన డ్రా ఉన్నం దున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు గమనించాలని ఆమె సూచించారు.

## "మా అనాధ వృద్ధాశ్రమం"లో ఉచిత వైద్య శిబిరం

**- రూ. 50వేల మందులు అందించిన డా. మక్బుల్ ఏండి**


సూర్య గంభీరావుపేట



కామారెడ్డి వైద్యులు డాక్టర్ షేక్ మక్బూల్ అలీ ఎండి - డాక్టర్ షమీనా మహమ్మద్ ఎండి జనరల్ ఫిజీషియన్‌ల కుమారుడు షేక్ జిసాన్ అలీ జన్మ దినం సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో ఆదివారం వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు పంపిణీ చేశారు. సుమారు రూ. 50 వేల విలువగల మందులు టానిక్స్ టాబ్లెట్లు వృద్ధులకు అందించారు. దీనితోపాటు 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మక్బుల్ మాట్లాడుతూ, మా గురువుగారైన నర్సయ్య సార్ అందిస్తున్న వృద్ధుల సేవా కార్యక్రమములో నాకు వారి శిష్యుడిగా అవకాశం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. కామారెడ్డి నుండి వచ్చి మా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య సేవలు చేసి మానవత్వాన్ని చాటినందుకు ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు గారి నరసయ్య గౌడ్ అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

## శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గుడిసె శంకర్

సూర్య, వేములవాడ



వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నలుగురు పోటీ పడగా గుడిసె శంకర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గుడిసె క్రాంతి, గుడిసె అనిల్ కుమార్, మోకేనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు తెలిపారు. ఎన్నికైన సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నవంబర్ 2 నుండి దేవుపల్లిలో బ్రహ్మోత్సవాలు

**- వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

సూర్య - పెద్దపల్లి రూరల్



మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నవంబర్ 2 నుండి 11 వరకు నిర్వహిస్తున్నట్లు ఈఓ శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్యలు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను అర్చకులు శ్రీకాంతాచార్యులతో కలిసి వారు ఆవిష్కరించారు. 5న స్వామి వారి కళ్యాణం, 10న రథోత్సవం(జాతర) జరగనున్నట్లు ఈవో తెలిపారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీపతి సుమన్, సతీష్, సురేష్, శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ దరఖాస్తు పై అవగాహన

**- సీఎంపీఎఫ్ ఉన్నతాధికారుల అవగాహన కార్యక్రమం**

సూర్య, సెంటినరీ కాలనీ




హైదరాబాదులోని సింగరేణి కాలనీలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ దరఖాస్తుపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్, అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవిలు హాజరై డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అప్లోడ్ చేయడంపై వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ విధానాన్ని పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ వివరించాలన్న ఉద్దేశంతో సీఎంపిఎఫ్ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. రిటైర్ అయిన ఉద్యోగులు ఎక్కువగా ఉన్న హైదరాబాద్ వంటి పట్టణాలతో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కూడా పదవీ విరమణ చేసిన ఉద్యోగులు అధికారులతో సమావేశాలు నిర్వహించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఏ విధంగా సమర్పించాలి అనే విషయాన్ని వివరిస్తున్నారు. సింగరేణి చరిత్రలో ఈ తరహా సమావేశాలు నిర్వహించడం ఇదే ప్రథమం. దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు సింగరేణి మాజీ డైరెక్టర్ పరిటాల వాసుదేవరావు, జనరల్ సెక్రటరీ, సింగరేణి మాజీ డైరెక్టర్ జె. వి దత్తాత్రేయులు సారధ్యం వహించారు. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న సుమారు 221 మంది సింగరేణి రిటైర్డ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సూర్య చందుర్తి



చందుర్తి మండలం రామన్నపేట గ్రామాల మధ్య గల లౌడ్ చెరువు కట్టపై బట్టు అఖిల్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో గాయాలు కాగా వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో ఇఎంటి వెంకటరమణారెడ్డి పైలెట్ దినేష్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది సకాలంలో స్పందించడం మెరుగైన వైద్యం అందుతుందని వారి సేవలు మరువలేనివి అని ప్రజలు అన్నారు.

## మామిడాలపల్లి వెంకటేశ్వర ఆలయంలో కార్తీక శోభ

**- ఉసిరిక వన భోజనాలకు భక్తుల సందడి**

సూర్య, వీణవంక

కార్తీక మాసంను పురస్కరించుకుని వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉసిరిక వనభోజనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముందుగా ఆలయంలో ఉసిరిక చెట్టు వద్ద శ్రీ విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా ఉసిరిక వనభోజనాలలో పాల్గొన్నారు. ఈ వేడుకలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. ఆలయ చైర్మన్, కమిటి సభ్యులు దాచేపల్లి సత్య నారాయణ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. ఆలయ అర్చక స్వామి ఘన్మకుల సంతోషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో అతిథి అధ్యాపక భర్తీకి దరఖాస్తు

సూర్య, వీణవంక

వీణవంక మండల కేంద్రంలోని ఘన్మకుల తెలంగాణ మోడల్ స్కూల్‌లో అతిథి అధ్యాపక ఉద్యోగానికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే వందల కోట్లు సంపాదించిన పుట్ట మధూకర్ ...శ్రీధర్ బాబుపై విమర్శలా

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే ఊరుకోం
- పుట్ట మధూకర్ అవినీతి చరిత్ర,నేర చరిత్ర ప్రజలందరికీ తెలుసు
- లేనిదాన్ని సృష్టించి ఆరోపణలు చేస్తున్న పుట్ట మధూకర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

సూర్య, కరీంనగర్

అవినీతి చరిత్ర నేర చరిత్ర కలిగిన పుట్ట మధూకర్ ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే వందల కోట్ల రూపాయలు సంపాదించారని అటువంటి పుట్ట మధూకర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తున్న శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే



ప్రజలే తరిమికొడతారని కాంగ్రెస్ నాయకులం కూడా చూస్తూ ఊరుకోమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.శ్రీధర్ బాబు కు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక లేనిదాన్ని సృష్టించి అనవసర ఆరోపణలు చేస్తున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.

# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పానెల్ ను ప్రకటించలేదు

- తమకే మంత్రుల అండదండ ఉందంటూ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దు
- అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం.. బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన సహకరిస్తాం
- మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ

సూర్య, కరీంనగర్

జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇన్చార్జి మంత్రిగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఉండగా, జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో పాటు ఇతర ముఖ్య నేతలతో జరిపిన చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయం మేరకు కరీంనగర్ అర్బన్ బ్యాంకు ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎలాంటి ప్యానల్‌ను ప్రకటించలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాం అని మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల కొన్ని దినపత్రికల్లో ఆ ప్యానల్ సభ్యులకే మంత్రుల



అండ, దండ ఉందని అర్బన్ బ్యాంకులో చైర్మన్ సీటును కైవసం చేసుకోబోయేది వారే అని వస్తున్న ప్రకటనలను జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు, అర్బన్ బ్యాంకు ఓటర్లు నమ్మవద్దని ఇది పూర్తిగా అసత్య ప్రచారమని జిల్లా కాంగ్రెస్ పక్షాన పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం అని అన్నారు.అర్బన్ బ్యాంకు ఎన్నికల బరిలో నిలిచిన వారిలో ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నందున కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు మాత్రమే పాలకవర్గాన్ని ఏర్పాటు చేయుటకు అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నాం.అర్బన్ బ్యాంకు చరిత్రలో ఎక్కువ కాలం పాలకవర్గాన్ని నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, ఈసారి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో విజయం సాధించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, అర్బన్ బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారుల సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తీసుకోవడం తో పాటు త్వరలో కొలువు దీరనున్న నూతన అర్బన్ బ్యాంకు పాలకవర్గానికి, బ్యాంకు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడ్పాటు అందిస్తుందని, కార్పొరేట్ స్థాయిలో బ్యాంకును ఆధునీకరించడం,సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాం అని అన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వానికి పట్టదా...?

సూర్య, హుజురాబాద్

రాష్ట్రంలో వివిధ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా...? అని బిసి ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికి కళాశాల యాజమాన్యాలకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రజా పాలనలో విద్యార్థులకు చదువులకు నిధులు లేవు కానీ, రాష్ట్రంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్వహించిన అందాల పోటీలకు నిధులు ఎలా వచ్చాయో అని ఆయన అన్నారు. నవంబర్ 1 లోపు బకాయిలు పద్ద ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల నిధులను విడుదల చేయాలని, లేదంటే సిఎం ఇంటి ముట్టడి చేస్తాం అని ఆయన అన్నారు. విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి



వద్ద ఉన్న విద్యార్థుల ఫీజులు ఎందుకు విడుదల చేయడం లేదని అన్నారు. అన్ని శాఖలు లాగానే కమిషన్లు ఇస్తేనే విద్యాశాఖ నుండి పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ ని విడుదల చేస్తాం అన్నట్టు ప్రభుత్వం విద్యార్థుల చదువుతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బడ్జెట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల కళాశాల యాజమాన్యాలు కాలేజీలకు తరచూ బంద్ పెడుతున్నారని, దీంతో పేద విద్యార్థులకు చదువులకు నష్టం వాటిల్లుతుందని, క్రమంగా చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. నవంబర్ 1 తేది వరకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాలను విడుదల చేయకపోతే బిసి ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని, మంత్రులను తిరగని వ్వమని విద్యార్థులతో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు.

# ఉపకరణాల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సిడిపిఓ సుగుణ

సూర్య, హుజురాబాద్

ఈనెల 28 నుండి 30 వరకు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో జరిగే దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ శిబిరాలు జిల్లాలో తేది 28 నుండి 30 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరాలలో అలిమ్కో నుంచి వచ్చిన టెక్నిషియన్ల బృందం ఆధ్వర్యంలో శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలు నమోదు చేసి త్వరలోనే అందిస్తారని అన్నారు. అవసరమైన దివ్యాంగులు వారి ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యుడిఐడి కార్డు, రేషన్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని అన్నారు. వయో వృద్ధులైనచో ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను తీసుకురావాలని, గత 5 సంవత్సరాలలో బ్యాటరీ ట్రై సైకిల్ పొందినవారు గాని, ఇతర పరికరాలు గత 3 సంవత్సరాలలో పొందిన వారు అనర్హులని అన్నారు. ఈనెల 29 బుధవారం హుజురాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఈ శిబిరం జరుగునని ఆమె తెలిపారు. సహాయ ఉపకరణాలు కావలసిన దివ్యాంగులు, వయో వృద్ధులు శిబిరంలో హాజరై పేరు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

## చిన్నారులకు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆశీస్సులు

సూర్య, వీణవంక



యుప్ టివి, టురిటో సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి వీణవంక గ్రామంలో జరిగిన నూతన వస్త్రపుష్పాలంకరణ (శుభకార్యం) కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వీణవంక గ్రామానికి చెందిన రెడ్డి రాజుల భాస్కర్-జ్యోతి దంపతుల కుమార్తె సాత్విక, రాయిశెట్టి శ్రీనివాస్-రాధ దంపతుల కుమార్తె అక్షయల పుష్పాలంకరణ వేడుకను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఇద్దరు అమ్మాయిలను ఆశీర్వదించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్,తాళ్లపెల్లి కుమారస్వామి,సమీన్ల చిట్టి,తొట్ల రాకేష్, దాసరపు చందు, అశోక్, లోకేష్, వంశీకృష్ణ, సిరిగిరి రాజశేఖర్, పస్తం కుమార్, రెడ్డి రాజుల సమ్మయ్య, రవి, కూర రాజిరెడ్డి, మర్రి కొమురయ్య పాల్గొన్నారు.

## కారు, బైక్ ఢీ

- ఒకరి దుర్మరణం

సూర్య, మెట్‌పల్లి



కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలైన ఘటన మెట్‌పల్లి పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మెట్‌పల్లి నుండి ఆర్మూరు వైపు వెళ్తున్న షిఫ్ట్ కారు ఎదురుగ వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు. రాపని ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలవగా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని అంబులెన్సులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## జిల్లా యోగా అసోసియేషన్ నూతన కార్యవర్గం నియామకం

సూర్య, కరీంనగర్



జిల్లా యోగా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపికైనట్లు యోగ అసోసియేషన్ ఎన్నికల అధికారి ఎండి కరీం తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక తారక హోటల్లో నిర్వహించిన జిల్లా యోగా అసోసియేషన్ కార్యవర్గ సమావేశం అనంతరం ఎన్నికలు ఏకగ్రీవంగా అయినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్ సింగ్, అధ్యక్షులుగా నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్న కృష్ణ, జనరల్ సెక్రెటరీగా గుంటి రామకృష్ణ, కోశాధికారిగా పోనుగంటి స్వరూప చారి, సంయుక్త కార్యదర్శులుగా ఆనుమండ్ల ఆనంద్ కిషోర్, చిలుముల ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా జనగామ సత్యనారాయణ, మొండెద్దుల రాజమౌళి,గొట్టె జ్యోత్స్న, కొరివి సంతోష్, పుప్పులత బాధవత్ ప్రవళిక తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికలకు జిల్లా క్రీడా శాఖ నుండి కె శ్రీకాంత్ స్విమ్మింగ్ కోచ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నుంచి ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, తెలంగాణ యోగ అసోసియేషన్ నుండి బి. అశోక్‌లు ఎన్నికల అబ్జర్వర్లుగా హాజరైనారని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్గా ఎంపికైన సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యోగాను జిల్లాలో మరింత అభివృద్ధి చేయుటకు ప్రతి ఒక్కరు వారి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ త్వరలోనే వివిధ కమిటీల నియామకం చేయనున్నట్లు తెలిపారు.

## శ్రీనివాస్‌ల సేవా సమితి సమావేశానికి తరలిన శ్రీనివాస్

సూర్య, చొప్పదండి



శ్రీనివాస్ ల సేవా సమితి వార్షికోత్సవ సమావేశం ఆచార్య శ్రీనివాస దైవజ్ఞ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లో జరగగా చొప్పదండి మండలం నుంచి శ్రీనివాస్ పేరు గల వారు తరలి వెళ్లారు.కాగా శ్రీనివాస్ ల సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించెందుకు నిర్ణయించినట్లు వారు తెలిపారు. సేవా సమితి మండల, జిల్లా,రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేయడం, రక్త దాన శిబిరాలు,సేవా కార్యక్రమాలు నిర్వహించడం చేస్తారని తెలిపారు.

# ఉత్సాహంగా సాగిన పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**- క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య, జగిత్యాల**

జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఈరోజు జిల్లా లోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. మొదటగా ఎస్పీ టాస్ వేయడం జరిగింది. టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 90 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 91 పరుగులు చేయడంతో విజయం సాధించింది. అనంతరం విజేత,రన్నర్ జట్లుకు ట్రోఫీ లను ,జట్టు సభ్యులకు మెమెంటోలు, "బెస్ట్ బ్యాట్స్‌మన్", "బెస్ట్ బౌలర్", "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డులు ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పోలీసులు, మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని మీడియా, పోలీసులు



సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారు అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకట రమణ, రఘు చందర్, రాములు, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు అనిల్ కుమార్, రామ్ నరసింహ రెడ్డి,సురేష్, రవి, కరుణాకర్, ఆర్ ఐలు సైదులు, వేణు, ఎస్.ఐలు, పాత్రికేయులు చీటి శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సులబ్ కాంప్లెక్స్ కూల్చేశారు... బోరింగ్‌లు తొలగించేశారు...

**- తెలంగాణ చౌరస్తాలో ప్రయాణికులు, వ్యాపారస్తుల ఇబ్బందులు**
**- సింగరేణి యాజమాన్యం సి.ఎస్.ఆర్ నిధులతో నిర్మించాలి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో సులభ్ కాంప్లెక్స్ మరుగుదొడ్లు లేక ప్రయాణికులు, వ్యాపారస్తులు నానా ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో గతంలో సింగరేణి యాజమాన్యం సి.ఎస్.ఆర్ నిధులతో సులభ్ కాంప్లెక్స్ నిర్మించారు. గత సంవత్సరం ఆర్ అండ్ బి రోడ్ వెడల్పు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సులబ్ కాంప్లెక్స్‌ను కూలగొట్టరు. దీంతో ఈ ప్రాంతంలో వ్యాపారస్తులకు నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కనీసం మూత్రం వచ్చిన ఎక్కడ పోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.బస్సుల కోసం నిల్చుంటే ప్రయాణికులకు కూడా ఈ ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి తోడు ఈ ప్రాంతంలో ఉన్న బోరింగ్ లు కాస్త రోడ్డు వెడల్పు లో లేకుండా పోయాయి. కనీసం తాగడానికి నీటి కొరత ఏర్పడింది. వీటి గురించి పట్టించుకునే నాథుడు, అడిగే నాథుడే లేకుండా పోయారు.



**- సింగరేణి యాజమాన్యం స్పందించాలి**
**తన్నీరు ప్రదీప్, మాజీ వార్డు సభ్యులు**

తెలంగాణ చౌరస్తాలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి. రెండు బోరింగులు వేయించాలి. సింగరేణి యాజమాన్యం సహకరించాలి. వ్యాపారస్థులు ఇబ్బందులు పాలవుతున్నారు.

**- వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు**
**సమ్మెట మల్లేశం, వ్యాపారస్తుడు**

వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో నానా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మా బాధలు సింగరేణి అధికారులు గుర్తించగలగాలి.

**- ప్రయాణికులు, వ్యాపారస్తులు అంటే చిన్న చూపు**
**పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ సర్పంచ్**

సింగరేణి యాజమాన్యం తెలంగాణ చౌరస్తాలోని వ్యాపారస్తులపై, ఉద్యోగస్తులపై చిన్నచూపు చూస్తుంది. యాజమాన్యం స్పందించాలి. సీఎస్ ఆర్ నిధులు కేటాయించాలి. రెండు బోరింగులు వేయాలి. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సిలు ఈ ప్రతిపాదనను తక్షణమే యజమాన్యం ముందు ఉంచాలి. సమస్యను పరిష్కరించాలి.



# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలి - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య, ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని గత యాసంగి సీజన్లో పండించిన సన్న వడ్లకు ఇంతవరకు బోనస్ ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు.కరీంనగర్ జిల్లాకు రావాల్సిన సన్న వడ్ల బోనస్ 80 కోట్ల రూపాయలు వెంటనే రైతులకు చెల్లించాలని లేని పక్షం లో రైతుల వెంట ఉండి ప్రభుత్వాన్ని నిలదీస్తామని అయన అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న రైతులకు చేసిన ప్రయోజనం ఏమిటని ఆయన నిలదీశారు. రైతులకు బోనస్ చెల్లించకుండా అన్యాయం చేస్తుంటే వారు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో ధాన్యం కోత విధిస్తున్నారని ప్రశ్నించిన ప్రస్తుత మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యం తూకంలో కోత విధిస్తున్నారని దీనికి ఆయన ఏం సమాధానం చెబుతాడని మాజీ మంత్రి ప్రశ్నించారు. మా ప్రభుత్వం లో రైతులకు సాగు నీరు పంటలకు సరిపడు యూరియా అందించి రైతు బందు పెట్టుబడి అందించి రైతులను ఆదుకున్నాం కానీ మీలా రైతులను మోసం చేయలేదని అయన అన్నారు .ప్రస్తుత వానకాలం సీజన్లో రైతుల నుంచి కిలో ధాన్యం కోత విధిస్తే సహించబోమని రైతుల పక్షాన ఉద్యమిస్తామని మాజీ మంత్రి ఈశ్వర్ హెచ్చరించారు. తడిసిన ధాన్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ అయన అన్నారు.



## వివాహిత ఆత్మహత్య

**సూర్య, రాయికల్**



మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన దొడిమెల్లి మనోజ (27) అను వివాహిత ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల మృతురాలి మనోజ అనునామెకు 9 సంవత్సరాల క్రితం రామాజీపేట గ్రామానికి చెందిన దొడిమెళ్ళ సుధాకర్ అనునతనితో వివాహం జరుగగా, ప్రస్తుతం ముగ్గురు పిల్లలు కలరు.ఈ నెల 25న రాత్రి 9:30 గంటల సమయంలో తన భర్త మార్కెట్ నుంచి తిరిగి వచ్చేసరికి కూర వండకపోవడంతో ఎందుకు వండలేదని అడిగినందుకు అలిగి బెడ్రూంలోకి వెళ్లి గడివేసుకొని ఉండగా,భర్త తలుపు కొట్టినా కూడా తీయకపోవడంతో గ్రామస్తుల సహాయంతో కలిసి తలుపుని గొడ్డలితో పగలగొట్టి చూడగా బెడ్ రూమ్ లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని కనిపించిందని,ఉరి నుంచి తీసి చూడగ చనిపోయినదనీ, దొడుమెల్లి మనోజ చిన్నప్పట్నుంచి గారాబంగా పెరిగినదని,చిన్న పిల్ల మనస్తత్వమని తన భర్త ఎందుకు కూర ఎందుకు వండలేదని అడిగినందుకే మనస్తాపం చెంది, జీవితంపై విరక్తితో ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి ముద్దం వెంకటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

## 'ఖని' లో విషాదం...

**- నదీ స్నానానికి వెళ్లిన ప్రేమ జంట**
**- ప్రమాదవశాత్తు నదిలో మునిగి యువతి మృతి**

**సూర్య-గోదావరిఖని**



పట్టణ శివారులో గల ఉన్న నదీ లో ఓ యువతి నీట మునిగి మృతి చెందిన ఘటన పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే నదీ స్నానానికి వెళ్లిన ఓ ప్రేమ జంట నదిలో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా ఇద్దరు మునిగిపోయారు. ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్థానిక మత్స్యకారులు నదిలో కొట్టుకుపోతున్న యువతని కాపాడలేకపోయినా, యువకుడిని మాత్రం ప్రాణాలతో కాపాడి ఒడ్డుకు చేర్చారు. అసలు విషయానికి వస్తే గోదావరిఖని పట్టణం విఠల్ నగర్‌కు చెందిన రవితేజ అనే యువకుడు ఇంస్టాగ్రామ్‌లో పెద్దబొంకూర్‌కు చెందిన మౌనికతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. పెద్దలను ఎదిరించి ఇద్దరు నవంబర్ 1న వివాహం చేసుకునేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. పెళ్లి తంతులో భాగంగా నదీ స్నానానికి వెళ్లిన ఆ ప్రేమ జంట నదిలో స్నానం చేస్తున్న క్రమంలో ఇద్దరు కొట్టుకపోగా ఒక్క రిని మాత్రమే మత్స్యకారులు కాపాడడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. సంఘటన విషయం తెలుసుకొని గోదావరిఖని టూ టౌన్ పోలీసులు హుటాహుటిన నదీ వద్దకు చేరుకొని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించి సంఘ టనపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

**- జిల్లాలో A4 మద్యం దుకాణాలు మొత్తం 48**
**- గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు**
**- ఐడీఓసీలో ఏర్పాట్లు**
**- జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి**

**సూర్య, సిరిసిల్ల**

జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న A4 మద్యం షాపుల లక్కీ డ్రా సోమవారం అనగా ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు లక్కీ డ్రాను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి తీయనున్నట్లు వివరించారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు.

# సింగరేణి సంస్థలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**-నేటి నుంచి ప్రారంభం**

**-చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్**


**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సోమవారం నుంచి అట్టహాసంగా ప్రారంభం అవుతాయని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ అన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి నవంబర్-02 వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించనున్నారు. సింగరేణిలో గత కొన్ని సంవత్సరాలుగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని, ఉద్యోగులలో, సామాన్య ప్రజలలో, సంస్థ భాగస్వాములలో పారదర్శకత, నిజాయితీ, మంచి నైతిక ప్రవర్తన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన తీసుకొని రావడానికి ఈ సంవత్సరం సెంట్రల్ విజిలెన్స్ విభాగం వారు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2025 యొక్క నినాదాన్ని "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత" గా నిర్ణయించిందని తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా, అందరి భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రధానమైనవని, దీని ద్వారా అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ప్రచారం చేయుటకు వీలు కలుగుతుందన్నారు. అవినీతి, లంచం మొదలగు వాటిని నిర్మూలించాల్సిన అవసరం రోజు వారి పరిపాలనలో నీతి మరియు పారదర్శకత యొక్క ఆవశ్యకత గురించి అందరిలో అవగాహన తీసుకొని రావడానికి. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రముఖ భూమిక పోషిస్తాయని గట్టిగా నమ్ముతున్నాని అన్నారు. ఉద్యోగులందరి చురుకైన భాగస్వామ్యం మరియు మద్దతు తో సంస్థలో అవినీతిని నిర్మూలించడానికి, విజిలెన్స్ విభాగం ఎల్లవేళలా ప్రయత్నిస్తుందని, ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశము చాలా విస్తృతమైనది మరియు అందరి బాధ్యతతో కూడుకొని ఉన్నదన్నారు. "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత". అందువలన మీరందరూ సంస్థలో అవినీతిని నిర్మూలించడానికి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వివిధ విభాగాలు మరియు శాఖలలో నెలకొని ఉన్న పెండింగ్ కేసులను, ఫిర్యాదులను పూర్తి చేయడం, ఉద్యోగులలో సామర్థ్య పెంపుదల, సంస్థ ఆస్తుల పరిరక్షణకై చర్యలు, డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించే కార్యక్రమం, మొదలగు వాటిని చేపట్టుటకు సంబంధిత అధికారులకు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. సంస్థ అభివృద్ధికి వ్యవస్థాగతమైన విధానాలు సమర్ధవంతంగా ఉండడమే కాకుండా నైతికంగా, న్యాయంగా మరియు నిజాయితీ తో కూడి ఉండాలని, అవినీతి యొక్క దుష్ప్రభావాలు మన అందరికి తెలుసు, ఇది సంస్థ యొక్క అభివృద్ధి ప్రయత్నాలనే కాకుండా సంస్థాగత సామర్థ్యాన్ని కూడా బలహీన పరుస్తుందన్నారు. అవినీతి, లంచము, బంధుప్రీతి, ఉద్దేశపూర్వక చర్య లేదా ఎవరికైనా ప్రయోజనం చేకూర్చడానికి, తెలిసిన లేదా తెలియని వ్యక్తికి ప్రయోజనం కల్పించడం, ఉద్దేశపూర్వక పక్షపాతము, నిర్దేశించిన విధానాన్ని పాటించడంలో వైఫల్యం, ఎవరికైన అనుకోని ప్రయోజనం చేకూర్చడానికి లేదా తిరస్కరించడానికి దారి తీస్తుందన్నారు. తద్వారా అర్హులకు రావలసిన ప్రయోజనాలు వారికి అందవు మరియు సంస్థ వనరులు, డబ్బు, స్వప్రయోజనాల కొరకు దారి మరలించబడి, సంస్థ నష్టపోవడమే కాక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కావున ఉద్యోగులందరూ అవినీతి, లంచం, బంధుప్రీతి, మొదలైన వాటికి దూరంగా ఉంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా అందరిని కోరారు. ఒక సంస్థలో విజిలెన్స్ విభాగం ప్రభావవంతంగా ఉంటే అది కచ్చితంగా ఇతర విభాగాల పనితీరును, సమర్ధతను నిర్ణయిస్తుందని, విజిలెన్స్ విభాగ కార్యకలాపాల యందు "నివారణ" మరియు "శిక్షాత్మక", అవినీతి నిరోధక చర్యలు ఉంటాయన్నారు. అంతేకాకుండా, అవకతవకలు గుర్తించడం, విశ్లేషించడం, అటువంటి అవకతవకలకు కారణాలను కనుగొని వాటిని అరికట్టడానికి సమర్ధవంతమైన వ్యవస్థాగత విధానాలను సూచించడం, దుష్ప్రవర్తనకు కారణమైన ఉద్యోగులను గుర్తించి తగు చర్యలు తీసుకొనుటకు సూచిస్తుందన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2025 సందర్భంగా ఉద్యోగులందరు తమ తమ విధులను నిజాయితీగా, పారదర్శకంగా, అంకిత భావంతో నిర్వహించాలని, చట్ట విరుద్ధమైన, సంస్థకు నష్టం కల్గించే పనులు ఎప్పుడు చేయకూడదని పిలుపునిచ్చారు. వివిధ విభాగాలలో, కార్యకలాపాలలో, జరుగుతున్న అవినీతి, అక్రమాల సమాచారాన్ని విజిలెన్స్ విభాగం దృష్టికి తీసుకొని వచ్చి అవినీతి నిర్మూలనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. యువత, విద్యార్థిని, విద్యార్థులలో అవినీతిపై పోరాటం చేయుటకై తగిన ఆలోచనలు రేకెత్తించే ఉద్దేశ్యముతో మరియు ఉద్యోగులలో సంస్థ పట్ల అంకితభావం పెంపొందించే విధంగా, ప్రతి సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా ఉందని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా కంపెనీ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27వ తేదిన అన్ని గనులు మరియు విభాగాల యందు పని చేయుచున్న ఉద్యోగులు, సింగరేణి సూపర్ బజార్ ఉద్యోగులు, సింగరేణి విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మరియు సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు సత్యనిష్ట ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని, వాల్ పోస్టర్ల ద్వారా అవినీతి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, కంపెనీ ఉద్యోగులకు మరియు సింగరేణి విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు "విజిలెన్స్ : మన అందరి ఉమ్మడి బాధ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు సింగరేణి వెబ్సైట్ ద్వారా (సత్యనిష్ట ప్రతిజ్ఞ) చేసి అవినీతి వ్యతిరేక ప్రచారానికి మద్దతు తెలపాలని కోరారు.

## శాలివాహన సంఘ భవనాన్ని ప్రారంభించిన పిఎస్ఆర్

**సూర్య, ఎండపల్లి**



మండలంలోని పాత గూడూర్ గ్రామంలో దాదాపుగా అన్ని కుల సంఘాల భవనాలకు నిర్మిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి ఎస్ ఆరే నని పలువురు అభిమానులు పేర్కొన్నారు దానిలో భాగంగా పాత గూడూరులో స్వగ్రామానికి చెందిన . రాష్ట్ర నాయకులు సామాజిక సేవకులు పి ఎస్ ఆర్ పొనుగోటి శ్రీనివాసరావు శాలివాహనుల ఆత్మగౌరవ సంఘ భవన నిర్మాణం పూర్తయి ఆదివారం రోజున గ్రామస్తులు ప్రజల సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక నాయకుడు పి ఎస్ ఆర్ బాపు అని ఈ సందర్భంగా కొనియాడారు, కాగా మొదటగా గ్రామస్తులు గ్రామంలోకి రాగానే సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు, అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం..

**- సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



రైతులు అధైర్యపడవద్దని తాము అండగా ఉంటామని సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రా లైన కిషన్ దాస్ పేట, కోరుట్లపేట కొనుగోలు కేంద్రాలను సందర్శిం చి, అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భరోసాను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా వెంట ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహా రెడ్డి, రైతులు మేడిపల్లి భూపాల్, సడిమెల రాజం, గూడ పద్మా రెడ్డి, తాడ శ్రీనివాస్ రెడ్డి, సురభి వెంకట రామారావు, గూడూరి విభాకర్ రావు, రాజిరెడ్డి, బాధ రమేష్, సల్వాలా శ్రీనివాస్, సిరిసిల్ల దేవయ్య, దీటి నర్సయ్య, అల్లం నారాయణ, కటకం నారాయణ, దేవయ్య, నేవురి జగన్ రెడ్డి, మద్దుల రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతులు దళారులకు ధాన్యం అమ్మి నష్ట పోవద్దు

**-మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట, రాగంపేట, రేవెల్లి, కుర్మపల్లె గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరు మహేష్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం విక్రయించి నష్ట పోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, నిజానపురం చందు, వొళ్ళాల కృష్ణ హరి, మునిగాల చందు, కొట్టె అశోక్, కడారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని ధర్మారం లో మాజీ ఉపసర్పంచ్ పొన్నం పర్శరాములు తండ్రి భూమయ్య గౌడ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పొట్లపల్లి గోపాల్ రావు, రాజు గౌడ్, సత్యనారాయణ రావు, కొమ్ము ఎల్లయ్య, శ్రీనివాస్, పొన్నం రాజేశం గౌడ్, కిరణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వినాయక ప్రతిష్ట కార్యక్రమం

**సూర్య, రాయికల్**



మండలంలోని భూపతిపూర్ గ్రామంలో వినాయక ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ని హనుమాన్ ఆలయంలో వినాయక ప్రతిష్ట కార్యక్రమం అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ, మహేష్ శర్మ, ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కాయితీ మురళి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, కమిటీ సభ్యులు బొడ్డుపల్లి విజయ్, పొదకంటి హరీష్, మామిడాల నాగరాజు, కొమ్మదిలీప్, గంగరాజాం, గోపి, అరవింద్, శంకర్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభల కరపత్రం విడుదల

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన రంగం యూనియన్ కార్మికులు 4వ మహాసభల కరపత్రం ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షుడు ఎగమటి ఎల్లారెడ్డి, యూనియన్ కార్యదర్శి గురిజాల శ్రీధర్, కార్మికులు బాలమణి, వసంత, వెంకటలక్ష్మి, పద్మ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థలో కార్మికుల హక్కుల సాధన సిఐటియు తోనే సాధ్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో కార్మికుల హక్కుల సాధన సిఐటియు తోనే సాధ్యమవుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.ముత్యం రావు లు అన్నారు. సెంటినరీ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో 10వ మహాసభలు ఉత్సాహపూరితంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.ముత్యం రావు హాజరు కాగా వారి సమక్షంలో 31 మందితో డివిజన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గా ఏ.శ్రీనివాస్, దొమ్మటి కొమురయ్య, ట్రెజరర్ గా ఈ.కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఏం.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ గా




కె.వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గా వి.విజయ్ కుమార్ రెడ్డి, జి.గోపాల్, ఎండి.అహ్మద్ పాషా, ఏం.సదానందం, ఏం.ప్రభాకర్, సహాయ కార్యదర్శులు గా ఐ.శ్రీనివాస్, డి.రవికుమార్, ఏ.మహేష్, కె.రాజేష్, విజేందర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా 16 మందిని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు చేసుకున్నారు. కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, పెరిక్స్ మీద ఐటీ మినహాయింపు చేయాలని, మారుపేరుల సమస్యలు పరిష్కరించాలని, మెడికల్ బోర్డును వెంటనే తిరిగి ప్రారంభించాలని, క్లరికల్ రిక్రూట్మెంట్ ను వెంటనే పరీక్ష నిర్వహించాలని, నూతన ట్రాన్స్ఫర్ పాలసీని వెంటనే రద్దు చేయాలని, తదితర సమస్యలపై తీర్మాణంలు చేయడం జరిగింది. వాటిసాదనకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కార్మిక సంఘాలను, కార్మికులను ఐక్యం చేసి ప్రభుత్వ, యాజమాన్య తిరోగమన విధానాలను ఎండగట్టి ప్రతిఘటించే సత్తా ఉన్న సంఘం సిఐటియు అని కార్మిక వర్గం గమనించాలని, నీతి, నిజాయితీ , నిబద్ధత కలిగిన సిఐటియు యూనియన్ ను ఆర్జీ-3 లో బలోపేతం చేయాలని సూచించారు.

# ప్రజల ఆరోగ్య రక్షణే మా లక్ష్యం

**- డా.శరణ్య యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజల ఆరోగ్య రక్షణే మా లక్ష్యం అని ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్యం హెల్త్ కేర్ సెంటర్ లో ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో నొప్పి నిర్వహణ నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ సారథ్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సహకారంతో ఉచిత నేచురోపతి, ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ ప్రకృతి వైద్యం అనేది కేవలం చికిత్స పద్ధతి మాత్రమే కాదని, అది ఒక జీవన శైలి మన శరీరంలోని స్వీయ నయం చేసుకునే శక్తిని పెంపొందించడమే నేచురోపతి లక్ష్యం. క్రమం తప్పకుండా సహజ ఆహారం, యోగా, ధ్యానం, సూర్య స్నానం వంటి పద్ధతులను అనుసరించడం ద్వారా అనేక దీర్ఘకాలిక




వ్యాధులను నివారించవచ్చని వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఎక్కువ మంది మజిల్ పెయిన్, జాయింట్ పెయిన్, స్పైన్ సమస్యలు వంటి బాధలతో బాధపడుతున్నారని, అలాంటి వారికి మందులపై ఆధారపడకుండా, ప్రకృతి చికిత్స ద్వారా సహజంగా ఉపశమనం కలిగించవచ్చని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో మొదటి రోజు సుమారు 50 మంది రోగులకు ఉచితంగా వైద్య సలహాలు, చికిత్సలు, ఆయుర్వేద మందులు పంపిణీ చేశామని నిర్వాహకులు తెలిపారు. వివిధ రకాల నడుం నొప్పులు, మోకాలి నొప్పులు, మైగ్రేన్, సైనస్, చర్మ వ్యాధులు, దయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలపై ప్రత్యేక న్యాచురోపతి పద్ధతుల్లో చికిత్సలు అందించామని తెలిపారు. మరో 50 మంది రోగులకు ఉచిత చికిత్స, మందులు అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి గంటవెంకటరమణారెడ్డి, టీవీ సురేష్ బాబు, వైద్య సిబ్బంది చక్రవర్తి, పుదరి రాజు, సారిక,రమ్య, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలనగర్ లో వరి ధాన్యం కొనుగోలు

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణం బాలనగర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చెర్మెన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలనీ, ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరిక జారీ చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయనీ, రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. 53 అందించి రైతులు అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించాలని అన్నారు. ఈ ప్రభుత్వం తడిచిన ప్రత్యామ్యాన్ని ఆరబెట్టి పరికరాన్ని అందించడం జరిగిందని ఎవరికైనా కావాలంటే ఆ పరికరాన్ని ఉపయోగించుకోవాల్సిం దిగా ప్రతి రైతుకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, డైరెక్టర్లు ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్ ,పరశురాం నాయకులు కూరగాయల కొమరయ్య, సంఘ స్వామి యాదవ్, తోట రాజు, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, దాడి మల్లేశం, అంబాటి చందు,



సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద మృతులకు గుణసాగర్ సంతాపం

**-బాధితులను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**సూర్య, వీణవంక**



కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలను ప్రభు త్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని గాదె గుణసాగర్ డిమాండ్ చేశారు. అలాగే ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

# నాగారం యువకుడు గ్రూప్-2లో ఎంపిక

**- గ్రామస్తుల ఘన సన్మానం!**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు ఐలేని పజ్వాన్ రావు ఇటీవల నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో అర్హత సాధించి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్గా ఎంపిక అయ్యాడు. ఈ విజయం గ్రామాని కి గర్వకారణమై, ఆనందాన్ని వెల్లివిరిసింది. ఆదివారంగ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు కలిసి పజ్వాన్ రావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన తల్లిదండ్రులు ఐలేని ఆనంద్ రావు - శోభ దంపతులను కూడా గ్రామస్థులు సత్కరించి అభినందనలు తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన పజ్వాన్ రావు, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడు.పజ్వాన్ రావు మాట్లాడుతూ...పరిస్థితులు ఎంత కష్టమైనా కష్టపడి ప్రయత్నిస్తే విజయాన్ని సాధించవచ్చు. నా విజయానికి నా తల్లిదండ్రుల త్యాగం, నమ్మకమే ప్రధాన బలం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గోపాడి సురేందర్ రావు,ప్రముఖ న్యాయవాది కీసరి శ్రీనివాస్,దుంపేట నాగరాజు, మ్యాకల ప్రకాష్, సంపత్, నాగరాజు, ఉన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ దరఖాస్తు పై అవగాహన

**-సీఎంపీఎఫ్ ఉన్నతాధికారుల అవగాహన కార్యక్రమం**

**సూర్య, సెంటినరీ కాలనీ**




హైదరాబాదులోని సింగరేణి కాలనీలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ దరఖాస్తు పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్, అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి లు హాజరై డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అప్లోడ్ చేయడంపై వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ విధానాన్ని పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ వివరించాలన్న ఉద్దేశంతో సీఎంపిఎఫ్ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. రిటైర్ అయిన ఉద్యోగులు ఎక్కువగా ఉన్న హైదరాబాద్ వంటి పట్టణాల తో పాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కూడా పదవీ విరమణ చేసిన ఉద్యోగులు అధికారులతో సమావేశాలు నిర్వహించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఏ విధంగా సమర్పించాలి అనే విషయాన్ని వివరిస్తున్నారు . సింగరేణి చరిత్రలో ఈ తరహా సమావేశాలు నిర్వహించడం ఇదే ప్రథమం. దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు సింగరేణి మాజీ డైరెక్టర్ పరిటాల వాసుదేవ రావు, జనరల్ సెక్రటరీ, సింగరేణి మాజీ డైరెక్టర్ జె. వి దత్తాత్రేయులు సారధ్యం వహించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న సుమారు 221 మంది సింగరేణి రిటైర్డ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.